# DeKalb కౌంటీ స్కూల్ డిస్ట్రిక్ట్
# ప్రీ-కిండర్‌గార్డెన్ ఆన్‌లైన్ నమోదు
# తరచుగా అడిగే ప్రశ్నలు

## 2020-2021 ప్రీ-K ఆన్‌లైన్ లాటరీలో పాల్గొనేవారు

*2020-2021 ఆన్‌లైన్ లాటరీ ప్రక్రియలో పాల్గొని మరియు సీటును లేదా వెయిటింగ్ లిస్ట్‌లో స్థానాన్ని సంపాదించుకున్న తల్లిదండ్రులు/సంరక్షకులకు ఈ సెక్షన్ సమాచారాన్ని అందిస్తుంది. అందరికీ ముఖ్యమైన సమాచారము, అనే శీర్షిక కలిగిన చివరి సెక్షన్‌ను తప్పక చదవండి.*

**ఒకవేళ లాటరీలో నా పిల్లవాడికి సీటు వచ్చినట్లు అయితే నేను ఎటువంటి తదుపరి చర్యలను తీసుకోవాలి?**

ఒకవేళ మీ పిల్లవాడికి లాటరీలో సీటు వచ్చినట్లు అయితే, మీ పాఠశాల త్వరలోనే మిమ్మల్ని సంప్రదిస్తుంది. ఒకవేళ ఏదైనా డాక్యుమెంట్ చదవలేనిదిగా లేదా మునుపటి తేదీ కలిగి ఉంటే దానిని మళ్ళీ పంపించమని పాఠశాల కోరవచ్చు. అంతేకాకుండా, మిగిలిన డాక్యుమెంట్లను ఈ-మెయిల్ ద్వారా ఎలక్ట్రానిక్ పద్ధతిలో పంపించమని పాఠశాల అభ్యర్థించవచ్చు. లాటరీ తరువాత మరియు మళ్ళీ తిరిగి జూన్ 30, 2020 న తల్లిదండ్రులు/సంరక్షకులు అందరికీ మిగిలిన డాక్యుమెంట్ల జాబితాను పంపించబడుతుంది, కానీ వీటిని తేలికగా ప్రీ-K డిస్ట్రిక్ట్ వెబ్‌సైట్ నుండి ప్రాప్తి చేసుకోవచ్చు: www.dekalbschoolsga.org/pre-k రిఫరెన్స్ కోసం.

**లాటరీ ప్రక్రియ సమయంలో నా పిల్లవాడు వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నట్లు అయితే, నేను ఎటువంటి తదుపరి చర్యలను తీసుకోవాలి?**

లాటరీ సీటులో ఎంపిక కాని ప్రతి విద్యార్థి వివరాలు స్వయంచాలకంగా వెయిటింగ్ లిస్ట్‌లో పొందు పరచబడుతుంది. వెయిటింగ్ లిస్ట్‌లో విధ్యార్థులని సిస్టమ్ స్వయంచాలకంగా సంఖ్యను కేటాయిస్తుంది. వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న పిల్లవాడి సమాచారని తల్లిదండ్రులు/సంరక్షకులకు ఈ-మెయిల్ ద్వారా తెలియ చేయబడుతుంది. సీటు నిరాకరించబడినా లేదా కోల్పోయిన, వెయిటింగ్ లిస్ట్ లోని తదుపరి కుటుంబానికి పాఠశాల సమాచారం పంపుతుంది. ఆ సమయంలో, మీ పిల్లవాడికి సీటును కేటాయించటానికి అవసరమయ్యే తదుపరి చర్యలను మీరు పూర్తి చేయవలసి ఉంటుంది. నమోదు ప్రక్రియలో బాధ్యత వహించే వ్యక్తిని పాఠశాల గుర్తించి, ఈ-మెయిల్ ద్వారా ఎలక్ట్రానిక్‌గా పంపవలసిన డాక్యుమెంట్ల గురించి తల్లిదండ్రులు/సంరక్షకులకు సూచనలు అందిస్తుంది.

## 2020-2021 ప్రీ-K ఆన్‌లైన్ లాటరీలో పాల్గొనని కొత్త దరఖాస్తుదారులు

*2020-2021 ఆన్‌లైన్ లాటరీ ప్రక్రియలో పాల్గొనలేకపోయిన తల్లిదండ్రులు/సంరక్షకులకు మరియు/లేదా స్థానిక పాఠశాలకు వెయిటింగ్ లిస్ట్ దరఖాస్తును పంపిన వారికి ఈ సెక్షన్ సమాచారము అందిస్తుంది. అందరికీ ముఖ్యమైన సమాచారము, అనే శీర్షిక కలిగిన చివరి సెక్షన్‌ను తప్పక చదవండి.*

**ఒకవేళ నా కుటుంబము లాటరీలో పాల్గొనకపోతే నా పిల్లవాడి కోసం ప్రీ-K సీటు కొరకు నేను ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

సీట్లు ఏవైనా అందుబాటులో ఉన్నాయేమో తెలుసుకోవటానికి పాఠశాలని సంప్రదించడం ప్రారంభించండి. ఒకవేళ ఓపెన్ సీటు ఉంటే, దయచేసి తరువాత ప్రశ్నకు కొనసాగండి. ఒకవేళ వారి వద్ద సీట్లు అందుబాటులో లేకపోతే, వెయిటింగ్ లిస్ట్ దరఖాస్తు పూర్తిచేసి మరియు పాఠశాలలో నమోదు హోదా కలిగిన వ్యక్తికి ఈ-మెయిల్ ద్వారా ఎలక్ట్రానిక్‌గా పంపడానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. పాఠశాలలో నమోదు చేయగలిగే హోదా ఉన్న వ్యక్తి ఎవరో మీకు తెలియకపోతే, దయచేసి మీ స్థానిక పాఠశాలను సంప్రదించండి. డిస్ట్రిక్ట్ ప్రీ.K వెబ్‌సైట్ లో పేజీ దిగువన, "అప్లై నౌ" అనే ట్యాబ్ క్రింద, వెయిటింగ్ లిస్ట్ దరఖాస్తులను చూడవచ్చు. www.dekalbschoolsga.org/pre-k.

**ఒకవేళ పాఠశాలలో సీటు అందుబాటులో ఉంటే ప్రీ-K కొరకు నమోదు చేసుకోవడానికి తదుపరి చర్యలు ఏమిటి?**

ఈ క్రింది లింక్ పై క్లిక్ చేయడం ద్వారా 2020-2021 కొత్త విదార్థి నమోదు దరఖాస్తును వర్చువల్‌గా పూర్తి చేయండి https://www.dekalbschoolsga.org/online-registration/new-students/.

**2020-2021 కొత్త విద్యార్థి నమోదు దరఖాస్తును నేను పూర్తి చేసిన తరువాత ఏమి జరుగుతుంది?**
నమోదు ప్రక్రియను పూర్తి చేయడానికి అవసరమైన డాక్యుమెంట్లకు సంబంధించి సమాచారాన్ని మీతో పంచుకోవడానికి, మీ స్థానిక పాఠశాల మిమ్మల్ని సంప్రదిస్తుంది.

**ప్రీ-K కోసం నమోదు చేసుకోవడానికి విద్యార్థికి కావలసిన డాక్యుమెంట్లు ఏమిటి?**
క్రింది లింక్ పై ఉన్న "లాటరీ ప్రాసెస్" ట్యాబ్‌ను క్లిక్ చేసి అవసరమయ్యే డాక్యుమెంట్ల సమగ్ర జాబితాను చూడవచ్చు https://www.dekalbschoolsga.org/pre-k/.

## అందరికీ ముఖ్యమైన సమాచారము

**పాఠశాల ప్రారంభ సమయానికి నేను హెల్త్ ఇమ్మ్యునైజేషన్ ఫారం 3231 ఇవ్వలేకపోతే ఏమి జరుగుతుంది?**
స్కూలు ప్రారంభించిన లేదా గడువు తేదీ నుండి 30 రోజుల్లోపు పిల్లవాడి హెల్త్ ఇమ్యూనైజేషన్ ఫారం 3231 ఫైల్‌లో ఉండాలని DCSD విధానం పేర్కొంటోంది. కోవిడ్-19 మహమ్మారి కారణంగా, ఈ డాక్యుమెంట్స్‌ని పొందడంలో మరియు ఎలక్ట్రానిక్‌గా పంపించడంలో ఏవైనా ఇబ్బందులను ఎదుర్కుంటే, దయచేసి పాఠశాలకు ఈ-మెయిల్ చేయండి. DeKalb కౌంటీ బోర్డ్ ఆఫ్ హెల్త్, వ్యాధి నియంత్రణ మరియు నివారణ కేంద్రము, మరియు ప్రజా ఆరోగ్య విభాగము మార్గదర్శకాల ఆధారంగా కోవిడ్-19 మహమ్మారి స్థితిని డిస్ట్రిక్ట్ నిరంతరంగా పర్యవేక్షిస్తుంది మరియు భవిష్యతుకు సంబందించిన నిర్ణయాలను తీసుకుంటుంది. పాఠశాల పునఃప్రారంభం అయిన తరువాత 30 రోజులలోగా ఫారం అందించకపోతే, ఫారం లేదా అపాయింట్మెంట్ యొక్క రుజువు లేకుండా పిల్లవాడు తరగతికి వెళ్లలేడు. అపాయింట్మెంట్ తరువాత అప్డేట్ చేయబడిన ఫారం లేకుండా పిల్లవాడు తిరిగి వెళ్లలేడు. ఈ ఫారం ఇవ్వకుండా పిల్లవాడు వరసగా 10 రోజులపాటు స్కూలుకు గైర్హాజరు కావడం వల్ల, ప్రీ-K లో పిల్లవాడి సీటు జప్తు చేయబడుతుందా?

**పాఠశాల ప్రారంభ సమయానికి వినికిడి, దృష్టి, దంతములు మరియు పోషణ ఫారాన్ని నేను ఇవ్వలేకపోతే ఏమి జరుగుతుంది?** స్కూలు ప్రారంభించిన లేదా గడువు తేదీ నుండి 90 రోజుల్లోపు పిల్లవాడి ఫారం ఫైల్‌లో ఉండాలని DCSD విధానం పేర్కొంటోంది. కోవిడ్-19 మహమ్మారి కారణంగా, ఈ డాక్యుమెంట్స్‌ని పొందడంలో మరియు ఎలక్ట్రానిక్‌గా పంపించడంలో ఏవైనా ఇబ్బందులను ఎదుర్కుంటే, దయచేసి పాఠశాలకు ఈ-మెయిల్ చేయండి. DeKalb కౌంటీ బోర్డ్ ఆఫ్ హెల్త్, వ్యాధి నియంత్రణ మరియు నివారణ కేంద్రము, మరియు ప్రజా ఆరోగ్య విభాగము మార్గదర్శకాల ఆధారంగా కోవిడ్-19 మహమ్మారి స్థితిని డిస్ట్రిక్ట్ నిరంతరంగా పర్యవేక్షిస్తుంది మరియు భవిష్యతుకు సంబందించిన నిర్ణయాలను తీసుకుంటుంది. పాఠశాల పునఃప్రారంబించిన తరువాత 30 రోజుల లోగా ఈ ఫారంను అందించలేకపోతే, పిల్లవాడు తిరిగి తరగతికి వెళ్లలేడు, తద్వారా ప్రోగ్రాం నుండి పిల్లవాడి ఉపసంహరణకు దారి తీయవచ్చు.

**ప్రీ-K విద్యార్థులకు హాజరు విధానం ఉంటుందా?**
అవును, ప్రీ-K విద్యార్థులకు హాజరు విధానం ఉంటుంది. కోవిడ్-19 కారణంగా, హాజరు విధానం లో సవరణలు జరిగాయి. విద్యార్థులు 1-గంట వర్చువల్ సూచనలు కలిగి ఉండే ప్రీ-K డే సమయంలో పాల్గొనవలసి ఉంటుంది మరియు ఆ తరువాత మిగిలిన సమయాన్ని ప్రీ-K ఉపాధ్యాయులు ఇచ్చిన రోజూవారీ కార్యాచరణను ఇంటి వద్ద చేయవలసి ఉంటుంది. అపాయింట్మెంట్లు లేదా అనుకోని సంఘటన వలన, పాఠాలు మిస్ అయిన రోజులలో, తర్వాత ఎప్పుడైనా రికార్డ్ చేయబడిన వర్చువల్ పాఠాలను చూడవచ్చు. ఒకసారి పాఠశాలలు తెరుచుకున్న తరువాత, విద్యార్థులు, మొత్తం పాఠశాల సంవత్సరంలో పూర్తి సూచనాత్మక రోజు కొరకు హాజరు కావాలని ఆశించబడుతుంది. ఒక పిల్లవాడు వరుసగా పది రోజులు ఎటువంటి వైద్య సమస్య లేకుండా గైర్హాజరు అయినా లేదా ఆలస్యంగా హాజరయినా, బ్రైట్ ఫ్రమ్ ది స్టార్ట్ ఏర్పాటు చేసిన మార్గదర్శకాల ప్రకారం పిల్లవాడు తరగతి నుండి తొలగించబడతాడు. ఒక పిల్లవాడు నిరంతరంగా ఆలస్యంగా రావటం లేదా త్వరగా పాఠశాల నుండి వెళ్లిపోవడం అలవాటుగా ఉంటే, అదనంగా, కౌన్సెలర్ మరియు/లేదా సామాజిక కార్యకర్త తల్లిదండ్రులు/సంరక్షకులను సంప్రదిస్తాడు.

**ప్రీ-K తల్లిదండ్రులు/సంరక్షకులు పాల్గొనవలసిన అవసరం ఉంటుందా?**
అవును, తల్లిదండ్రులు/సంరక్షకులు షెడ్యూల్ చేయబడిన అన్ని తల్లిదండ్రుల/సంరక్షకుల సమావేశాలు మరియు సదస్సులకు సంవత్సరంలో కనీసం రెండుసార్లు, అవసరమైతే మరింత తరచుగా రావలసి ఉంటుంది. కోవిడ్-19 మహమ్మారి కారణంగా, సమావేశాలు వర్చువల్‌గా జరుగుతాయి. సమావేశాలు/సదస్సులు జరిగే సమయాన్ని పాఠశాల మరియు/లేదా ప్రీ-K ఉపాధ్యాయుడు మీకు తెలియజేస్తారు మరియు వర్చువల్ సమావేశం/సదస్సులో మీరు చేరడానికి కావల్సిన లింకులను అందిస్తారు. (ఒకసారి పాఠశాల పునః ప్రారంబించిన తరువాత, ఈ కార్యాచరణలు సుమారుగా ఒక గంట వరకు జరగవచ్చు).

**పాఠశాల ప్రారంభమయిన తరువాత ప్రీ-K విద్యార్థుల కొరకు వర్చువల్ రిమోట్ లెర్నింగ్ అనుభవం గురించి వివరించండి.**
సాంకేతికతను ఉపయోగించకుండా పూర్తి చేయగలిగిన 4-వారాల, ఇంటి-వద్ద కార్యాచరణ షీట్‌ను ప్రతి ప్రీ-K విద్యార్థులకు డిస్ట్రిక్ట్ అందిస్తుంది. వర్చువల్ లెర్నింగ్ సమయంలో ఇంటి-వద్ద కార్యాచరణలు ప్రతి నాలుగు వారాలకు జారీ చేయబడతాయి, సాహిత్యం, గణితం/విజ్ఞాన శాస్త్రం, సామాజిక భావోద్వేగము మరియు స్థూల చలనము/కదలిక లెర్నింగ్ భావనలను తెలుసుకొని, నేర్చుకునే వీలు కల్పిస్తాయి. ప్రీ-K ఉపాధ్యాయుడు ఏదైనా ఎలక్ట్రానిక్ పరికరం నుండి ప్రాప్తి పొందగలిగిన లెర్నింగ్ లింకును ఇస్తారు.

**FAQ లో తెలియ చేయని విషయాల పై నాకు ప్రశ్నలు ఉన్నట్లయితే నేను ఏమి చేయాలి?**
ఎర్లీ చైల్డ్ హుడ్ కార్యాలయాన్ని సంప్రదించండి. వద్ద PreKRecords@dekalbschoolsga.org